
మనం
కడప | అన్నమయ్య

## రైల్వే కోడూరు టౌన్‌లో 210 మందికి గంజాయి పరీక్షలు



5లో









# రెవెన్యూ భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం


### దళిత రైతులకు న్యాయం చేస్తాం

### టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు




సిద్ధవటం, ఆగస్టు 7 మనం న్యూస్

రెవెన్యూ భూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు సిద్ధవటం మండలంలోని, మాధవరం, 1 బంగారు పేట గ్రామం లోని కనకదుర్గ కళ్యాణ మండపంలో శుక్రవారం, రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల రైతుల రెవిన్యూ భూ సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ చమర్తి, జగన్మోహన్ రాజు మాట్లాడుతూ, గత వైకాపా, పాలనలో, రెవెన్యూ భూమి అడ్డగోలుగా కబ్జా చేసి నిరుపేదలకు అన్యాయం చేశారని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, రైతులకు రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేస్తుందని ఎస్ కే ఆర్ నగర్ దళిత రైతులకు వైకాపా ప్రభుత్వంలో అన్యాయం చేశారని అర్హులైన ప్రతి ఒక్కరికి భూ హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు, 1,2,3, వార్డు గ్రామం, శాఖరాజు పల్లి రెవిన్యూ పొలంలో కొంతమంది రెవెన్యూ రికార్డులు పేర్లు నమోదు చేసుకొని తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పొందినట్లు ఫిర్యాదులు వచ్చాయని వీటన్నిటిపై సమగ్ర విచారణ చేసి పేదలకు న్యాయం చేస్తామన్నారు రాజంపేట, జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ మాట్లాడుతూ, నిజమైన పట్టాదారు పుస్తకం భూ హక్కు కలిగిన ప్రతి రైతుకు న్యాయం చేసేందుకు రెవిన్యూ భూ సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారని గత వైకాపా ప్రభుత్వంలో ప్రభుత్వ భూములు కొల్లగొట్టి నిరుపేదలకు అన్యాయం చేశారని, ఎస్సీ దళిత భూములు రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు, కార్యక్రమంలో, టిడిపి ఇన్చార్జి చెమ్మర్తి జగన్మోహన్ రాజు, జనసేన పార్లమెంట్ సమన్వయకర్త, అతి, కారి, కృష్ణ, జనసేన పార్లమెంట్ ఇంచార్జ్, శ్రీనివాసరాజు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి, నాగోతు రమేష్ నాయుడు, కడప, బద్వేల్ ఆర్టీవో లు మురళి, చంద్రమోహన్, నియోజకవర్గ స్థాయి అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు



## మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కడప నూతన ఆర్టీసీ ఈడీ కృష్ణ కిషోర్

రాయచోటి మనం న్యూస్ ఆగస్టు 7: కడప నూతన ఆర్టీసీ ఈడీగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ కిషోర్ శుక్రవారం చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లె లోని లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం ఇరువురు పరస్పరం అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కడప జిల్లాలో తన నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రివర్యులు కృష్ణ కిషోర్‌కి శుభాకాంక్షలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న యువనేత కొరముట్ల హరి



రాజంపేట ఆగస్టు 7(మనం న్యూస్) : నాటి విద్యార్థి దశ నుంచి ఎంతో మంది విద్యార్థుల కు సొంత నిధులతో వారి చదువు కోసం ఎంతో మందికి సహకరించి మరియు పర్యావరణ పరిరక్షణకు తన వంతుగా 1500 పైన మొక్కలు నాటారు అలాగే అన్నమయ్య వరద బాధితులకు 2 లక్షలు సొంత నిధులతో వారికి పునరావాసం కల్పించారు అలాగే ఎంతో మందికి అన్నదాన కార్యక్రమాలు చేశారు. ఎన్నో ప్రమాదాలు జరిగిన చోటు నుంచి ప్రమాదనంలో గాయపడినవారిని తన సొంత కారులో ఆసుపత్రికి తరలించారు. అలాగే అత్యవసర సమయంలో ఎంతో మందికి గర్భిణిలకు చికిత్స కొరకు రక్తం కావలన్న అందచేస్తున్నారు. ఈ సేవలో భాగంగా ఈరోజు తిరుపతిలో గుండె అపరేషన్‌కి రక్తం కోసం చాలా ఇబ్బంది పడుతుంటే ఆ విషయం తెలిసిన వెంటనే స్పందించి తానే స్వయంగా తిరుపతిలోని యన్‌టిఆర్ బ్లడ్‌బ్యాంక్‌లో రక్తదానం చేసి వారికి సాయపడ్డారు.

# భవిష్యత్తులో చేనేత కళాకారులకు స్వర్ణయుగం

### జాతీయ చేనేత దినోత్సవ వేడుకలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి





కడప, ఆగస్టు 7 మనం న్యూస్ : భవిష్యత్తులో చేనేత కళాకారులకు స్వర్ణయుగం రానుందని, చేనేత ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని.. చేనేత కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సంక్షేమ పథకాలతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో చేనేత, జౌళి సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మగ్గాలనే నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం "నేతన్నల సేవలో" పథకం ద్వారా మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. చేనేత వృత్తిని ప్రోత్సహించడానికి వివిధ సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వారి ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించడానికే రాష్ట్ర ప్రభుత్వం ఆప్కో ప్రవేశ పెట్టి.. నేతన్నలు తయారు చేసిన వస్త్రాలను ఆప్కో ద్వారా కొనుగోలు చేసి విక్రయిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాలుగా కార్మికులకు రాయితీలు ఇస్తుందని వివరించారు. అంతే కాకుండా.. మార్కెటింగ్ పరంగా.. జిల్లా యంత్రాంగం తరపున చేనేతల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఒకప్పుడు ప్రపంచ జిడిపిలో.. 25% వృద్ధి చేనేత పరిశ్రమ ద్వారానే అందేదని గుర్తు చేస్తూ.. ప్రస్తుతం ప్రతి ఏడాది చేనేత వస్త్రా మార్కెటింగ్ విలువ ప్రతి ఏడాది 17 -25 % వరకు పెరుగుతూనే ఉందన్నారు. మన సంస్కృతి సంప్రదాయ చేనేత వృత్తిని పరిరక్షించుకునేందుకు ప్రతి చేనేత కార్మికుడు వారి వృత్తిని గౌరవ ప్రధానంగా స్వీకరించి ఈ తరం యువతను ప్రోత్సహించాలన్నారు. సంప్రదాయ రీతిలోనే అధునాతన సాంకేతికతను మేళవించి చేనేత కుటీర పరిశ్రమకు జీవం పోయాలన్నారు. సమాజంలో ప్రజలను కూడా చేనేత వస్త్రాల కొనుగోలుతో నేతన్నల ఉపాధిని ప్రోత్సహించడంతో పాటు.. చేనేత రంగాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రస్తుతం వినియోగదారులు దుకాణాలకు వెళ్లి కొనుగోలు చేసే పరిస్థితి నుంచి, భవిష్యత్తులో ప్రపంచంలోని ఎక్కడి నుంచైనా చేనేత ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో వీక్షించి కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తామని తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని.. స్థానిక విసి హాలులో ఏర్పాటు చేసిన ఆప్కో చేనేత ఉత్పత్తుల ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వారు ఉత్పత్తి చేసి, అమ్మకానికి సిద్ధంగా ఉన్న పలురకాల సంప్రదాయ నూలు, పట్టు వస్త్రాలు ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి అభినందించారు.

అంతకు ముందు జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని.. జిల్లా చేనేత జౌలు శాఖ ఆధ్వర్యంలో.. నగరంలోని విశ్వేశ్వరయ్య సర్కిల్ నుండి.. మహావీర్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు.. చేనేత సంఘాల నాయకులు, చేనేత కార్మికులు.. సంప్రదాయ చేనేత వృత్తిని ప్రోత్సహిస్తూ.. ఆ రంగాన్ని బలోపేతం చేయాలని ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు అహ్మద్ మోహిద్దీన్, చేనేత జౌళి శాఖ డెవలప్మెంట్ ఆఫీసర్ సత్యంబాబు, అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ సివి శేషగిరిరావు, జాతీయ చేనేత ఐక్యవేదిక నాయకులు అవ్వారు మల్లికార్జున, తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు, ఉపాధ్యక్షుడు చౌడం సూరిబాబు, కోశాధికారి టేకూరు సుదర్శన్, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో భక్తిశ్రద్ధలతో శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం




రాజంపేట మనం న్యూస్ ఆగస్టు 7: రాజంపేట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి సేవా సైన్యం నిర్వహించిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పవిత్ర వేడుకను తిలకించేందుకు వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు తీర్థప్రసాదాలను అందించారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడి, ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. భక్తులందరూ కనులు విందుగా పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.

## సెంట్రల్ స్మార్ట్ కిచెన్ సెంటర్ ద్వారా విద్యార్థులకు రుచికరమైన ఆహారం

### రాజంపేట పార్లమెంట్ జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణ

సిద్ధవటం ఆగస్టు 7 మనం న్యూస్

కూటమి ప్రభుత్వంలో సిద్దవటంలో రూ. 45 లక్షల వ్యయంతో నిర్మించిన సెంట్రల్ స్మార్ట్ కిచెన్ సెంటర్ ద్వారా మండలంలోని విద్యార్థు లందరికీ రుచికరమైన ఆహారం అందించను న్నట్లు రాజంపేట పార్లమెంట్ జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణ తెలిపారు. సిద్ధవటం సెంట్రల్ స్మార్ట్ కిచెన్ సెంటర్ పనులను శుక్రవారం రాజంపేట పార్లమెంట్ జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణ, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ కిచెన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన బయోడైజెస్టర్, మినరల్ వాటర్ ప్లాంట్, గ్యాస్ యూనిట్, బయోగ్యాస్, సోలార్, సీసీ కెమెరాలు, ఇంటర్నల్ డ్రైన్, ఇంటర్నల్ సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయన్నారు. స్మార్ట్ కిచెన్ సెంటర్ లో కుకింగ్ కు సంబందించిన మిగితా వస్తువులు వస్తే రుచికరమైన వంటకాలు అందుబాటులో వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో చమర్తి మహేశ్వరాజు ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పాల వెంకట సుబ్బయ్య, జనసేన నాయకులు విజయ్, గంగయ్య, చిన్న వెంకటయ్య, మహబూబ్ బాషా (బాబి), బీజేపీ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.





## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ఒంటిమిట్ట ఆగస్టు 7(మనం న్యూస్) తల్లి పాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఐ సి డి ఎస్ ఒంటిమిట్ట విభాగము సంయుక్తంగా డాక్టర్ భావన,ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ సుగుణ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట పురవీధులలో ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో "తల్లి పాలు ముద్దు డబ్బా పాలు వద్దు",తల్లి పాలు బిడ్డకు అమృతం లాంటివి","తల్లి పాలె బిడ్డకు శ్రీరామ రక్ష" మొదలగు నినాదాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్ వైజర్ భాస్కర్ రెడ్డి,సుజాత,ఐ సి డి ఎస్ సిద్ధవటం సూపర్ వైజర్ దీప,భాకరాపేట ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ శ్రీ విద్య,మగ ఆరోగ్య కార్యకర్త వెంకట సుబ్బయ్య, స్త్రీ ఆరోగ్య కార్యకర్త నాగమణి,ఆశా కార్యకర్తలు,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## "సేవ - సురక్ష - సంస్కార్"

బజరంగ్ దళ్ – సాప్తాహిక్ మిలన్ ఆహ్వానం


పుల్లంపేట ఆగస్టు 7 (మనం న్యూస్)ప్రియమైన ధర్మ రక్షకులకు, హిందూ బంధువులకు నమస్కారం!

మన హిందూ ధర్మాన్ని రక్షించుకోవడానికి, యువతలో దేశభక్తిని మరియు ఐక్యతను పెంపొందించడానికి, విశ్వ హిందూ పరిషత్ – బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం "సాప్తాహిక్ మిలన్" కార్యక్రమం నిర్వహించబడుతోంది.ఈ ఆధ్యాత్మిక,ధార్మిక మరియు శక్తివంతమైన కార్యక్రమానికి హిందూ సోదరులు మరియు కార్యకర్తలు అందరూ తప్పక పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.కార్యక్రమ వివరాలు: తేదీ: 08–08–2026 వారం: శనివారంసమయం: సాయంత్రం 07:00గంటలనుండి 08:00 వరకు. వేదిక: శ్రీ పర్వతవర్ధిని దేవి సమేత శ్రీ శాంతిలింగేశ్వర స్వామి వారి ఆలయం పుల్లంపేట ఖండ, పుల్లంపేటమండలంఅన్నమయ్య జిల్లా.ముఖ్య కార్యక్రమాలు ఓంకారం (మూడు సార్లు) ఏకత్మత మంత్రంవిజయ మహా మంత్రం (శ్రీరామ జయ రామ) 13 సార్లు పలకాలిసామూహిక హనుమాన్ చాలీసా పఠనం దేశ భక్తి గీత్ శారీరక మరియు మానసిక వికాస కార్యక్రమాలు ధార్మిక అంశాలు సంఘటిత (భజరంగ్ దళ్) ప్రార్థనశాంతి మంత్రం జయ ఘోషలు "ధర్మో రక్షతి రక్షితః" – మనం ధర్మాన్ని రక్షిస్తే, ఆ ధర్మం మనల్ని రక్షిస్తుంది.ధర్మ రక్షణ కోసం జరిగే ఈకార్యక్రమంలోభాగస్వాములు కావాలని మీతో పాటు మరో ఇద్దరు దేశ,ధర్మ ప్రేమికులను తీసుకురండి!యతో ధర్మః స్తతో హనుమ యతో హనుమ స్తతో జయః అని పుల్లంపేట మండలం బజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్ వారు సూచించారు

## విద్యుత్ శాఖ వినియోగదారులకి విజ్ఞప్తి

పుల్లంపేట ఆగస్టు7 (మనంన్యూస్)మీ యొక్క విద్యుత్ బిల్లులు చెల్లించడానికి అన్ని ఆన్లైన్ ప్లాటుఫార్మ్ లో కట్టడానికి విద్యుత్శాఖ అవకాశం కల్పించడమైనది . 1) బిల్ మీద ఉన్న QR కోడ్ ద్వారా 2) southeren power app ద్వారా 3) phone pe ద్వారా 4) apspdcl website ద్వారా ఇలా అన్ని రకాలుగా చెల్లించ వచ్చు. కావున వినియోగదారులు పై పద్ధతిలో చెల్లించగలరు. ఇంతకుమునుపు లాగా డబ్బులు ఇచ్చి బిల్ చెల్లించే విధానాన్ని తగ్గించి, అందులో జరిగే అవకతవకలు, పొరపాట్లు అరికట్టిఅటువినియోగదారులకు మరియు విద్యుత్ శాఖకు నష్టం జరగకుండ ఉండేందుకు పై విదానాన్నిప్రోత్సహించడమైనది. వినియోగదారులుగమనించగలరు. అని విద్యుత్ శాఖ వారు పేర్కొన్నారు

## అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం





పుల్లంపేట, ఆగస్టు 7 ( మనం న్యూస్:)పుల్లంపేటలోని శ్రీ పర్వతవర్ధిని దేవి సమేత శ్రీ శాంతిలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆడికృతిక సందర్భంగా శుక్రవారం వల్లి దేవి, దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు వేదమంత్రోచ్చారణల నడుమ జరిగాయి. పురోహితులు చపాటి నాగరాజు, సత్యనారాయణ స్వామి, యశ్వంత్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా జరగగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు నిర్వాహకులు అన్నసంతర్పణ చేపట్టారు. నూకల సుబ్రహ్మణ్యం, మాడ కుమారస్వామి, సోము బాలాజీ, నాగభూషణం బాబు, బండారు సురేష్ బాబు, చింతగింజల ద్వారకా గోపినాథ్ అధిక సంఖ్యలో ఈ కళ్యాణ వేడుకలో భక్తులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమం...కూటమి ప్రభుత్వ లక్ష్యం

**కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్న అన్ని వర్గాల ప్రజలు**

**టిడిపి రాష్ట్ర నాయకులు ఎస్ఎండి ముస్తాక్ హుస్సేన్**

రాయచోటి మనం న్యూస్ ఆగస్టు 7: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గడచిన రెండేళ్ల పాలనపై రాష్ట్ర ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని టిడిపి రాష్ట్ర నాయకులు ఎస్ఎండి ముస్తాక్ హుస్సేన్ అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సోమవారం అయన రాయచోటి పట్టణంలోని కొత్తపల్లి ప్రాంతంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ రాబోవు రోజుల్లో చేపట్టనున్న మరింత అభివృద్ధి సంక్షేమం గురించి అవగాహన కల్పించారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే రాష్ట్రం బయటపడుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు.ఇప్పటికే ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటీ,విద్యాశాఖ మంత్రి



నారా లోకేష్ బాబులు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనను అందిస్తోందన్నారు. ఇంటింటికి టిడిపి కార్యక్రమం ద్వారా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలకు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు.రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చేయడం కాకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఎనలేనిదన్నారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వాన్ని ఆదరించి మరింత అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# పీ, ఎం, డి, ఎస్ పంటలను తిరుపతి శాస్త్రవేత్త లబృందం పరిశీలన

పుల్లంపేట ఆగస్టు 7 (మనం న్యూస్)పుల్లంపేట మండలం లోని, చెన్నైయ్యగారిపల్లి గ్రామ పరిధిలో గల వివిధ పంటలు మరియు మామిడిలో వేసినటువంటి పి.ఎం.డి.ఎస్ పంటలను తిరుపతి శాస్రవేత్తల బృందం పరిశీలించి పంటలపై ఎల్నినో ప్రభావం గురుంచి, రైతులకి వచ్చే సమస్యలు మరియు రైతులు ఎల్నినో ప్రభావం తగ్గించడానికి తీసుకొనవలసిన జాగ్రత్తలు రైతులకి వివరించడం జరిగింది. రైతులు వర్షభావ పరిస్థితులు తట్టుకొనే ఆరు తడి పంటలైన చిరు ధాన్యాలు, ఆపారలు, నూనెగింజలు సాగు చేయాలనీ సూచించారు. ౹ాఎంం కిట్స్, జీవన ఎరువులని వాడి రసాయానిక ఎరువులని తగ్గించడం ద్వారా నేల ఆరోగ్యం కాపాడుతూపంటలుపండించాలని కోరారు. ఎక్కడైనా ఎల్నినో ప్రభావం తో నీటి వసతి తగినట్లు అనిపిస్తే రైతులు ఆరు తడులు ఇస్తూ పోటాషియం నైట్రేట్ లేదా 19-19-19 10 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచకారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ా. మణి, సహాయవ్యవసాయసంచాలకులు, రైల్వే కోడూరు వ్యవసాయ అధికారి ప్రవీణ్ ఈ రోజు నుంచి సీజన్ అయ్యేవరకు గ్రామ స్థాయి లో సిబ్బంది ఎల్నినో




వల్ల ఎక్కడ ఇబ్బంది ఉన్న పరిశీలించి రైతులకితగినసూచనలుఇవ్వడంజరుగుతుందనితెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ౧. మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ సైంటిస్ట్ ( ఏంటమలజీ ), ప్రాంతీయ పరిశోధన స్థానం, తిరుపతి, డాక్టర్.ా. ఎ. నాగవేణి, ప్రొఫెసర్ ( ఆగ్రోనమీ ), ా. ఎ. అగ్రికల్చర్ కాలేజ్, తిరుపతి, డాక్టర్ ా. లావణ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ ( అనిమల్ హస్బెండరీ ), డాక్టర్ వీ. శ్రీకాళ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ( అగ్రికల్చర్ ఎకనామిక్స్ ), ా. ఎ. అగ్రికల్చరల్ కాలేజ్, తిరుపతి, శ్రీ ా. మణి, సహాయ వ్యవసాయ సంచాలకులు, రైల్వే కోడూరు, యస్ ప్రవీణ్మండలవ్యవసాయ అధికారి, పుల్లంపేట ,వ్యవసాయ వారి ఉద్యాన సహాయకులు మహేష్, రెడ్డి ప్రవీణ్ , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎఫ్ఎంబి బుజ్జమ్మ ,నరసింహులు, పిఆర్పీలు లోకేశ్వర్ రెడ్డి, ప్రభాకర్,సునీత, ఐసిఆర్పిలు అగ్రికల్చరల్ కాలేజ్ విద్యార్థులు, రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రజల్లో ఉనికి కోసమే లోకేష్ పై వైసిపి నాయకుల విమర్శలు

**పారదర్శకంగా జరిగిన డీఎస్సీ నియామకాలపై వైసీపీ కుట్రలు**

**మీడియా సమావేశంలో రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి మనం న్యూస్ఆగస్టు 7

గత 2024 ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టిన వైసిపి పార్టీ నేతలు తమ ఉనికిని కాపాడుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.శుక్రవారం అయన రాయచోటి మార్కెట్ యార్డ్ లో మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం యువతను నమ్మించి నిలువునా మోసం చేస్తే నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు యువతకు మేలు చేసింది కూటమి ప్రభుత్వం మాత్రమేనన్నారు.అత్యంత పారదర్శకంగా జరిగిన డీఎస్సీ నియామకాలపై వైసిపి నాయకులు మాట్లాడుతున్న మాటలు చూసి ఛీ కొడుతున్నారని చెప్పారు.వైసీపీ నాయకులకు రాష్ట్ర ప్రజలు గత 2024 లో జరిగిన ఎన్నికల పరీక్షల్లో జీరో మార్కులు వేసిన ఇంకా వారి తీరు మారలేదన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసి జాబ్ క్యాలెండర్ల ద్వారా ప్రతి ఏటా ఉద్యోగాలు రిలీజ్ చేస్తానని చెప్పిన వైసిపి నేతల మాటలు నీటి మూటలుగా మారాయన్నారు.కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుంటే అది చూసి ఓర్వలేక అసూయతో ధర్నా అనే నాటకాలతో ప్రజల దృష్టిని మార్చాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుపై నమ్మకంతో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు జిల్లానిభాష,విష్ణువర్ధన్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రైలు కిందపడి వ్యక్తి మృతి

పుల్లంపేట ఆగస్టు 7 (మనం న్యూస్)కమలాపురం మండలం వల్లూరు గ్రామానికి చెందిన పెద్ద గాండ్ల నాగ సుబ్బయ్య( 45) శుక్రవారంపుల్లంపేటమండలంలోని అప్పయ్యరాజుపేట గ్రామం వద్ద రైలు కిందపడి మృతి చెందాడు.వివరాల్లోకి వెళ్తే నాగ సుబ్బయ్య కమలాపురం మండలం వల్లూరు గ్రామానికి చెందిన నాగ సుబ్బయ్య వల్లూరు గ్రామ నివాసి. కాగా గత రెండు సంవత్సరాల క్రితం తన భార్యకు తో మనస్పర్థలు కారణంగా విడాకులు తీసుకున్నాడు. నాగ సుబ్బయ్యకు ముగ్గురు కుమార్తెలు కాగా అందులో ఒక కూతుర్ని పుల్లంపేట మండలం పెరియవరం అరుంధతి వాడలో సుధీర్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేయడం జరిగింది .నాగ సుబ్బయ్య తన కూతుర్ని చూడడానికి పుల్లంపేట మండలం పెరియవరం లోని తన కూతురి ఇంటికి వచ్చాడు . గత సంవత్సరం కిందట నాగసుబ్బయ్యకు పక్షవాతం రావడం జరిగింది. నాగ సుబ్బయ్య మూడు రోజుల క్రితమే పెరీవరం అరుంధతి వరకు రావడం జరిగింది. మృతి పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రేణిగుంట రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని రైల్వే పోలీసులు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.

చిట్వేలి ఆగస్టు 7 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని పలు సబ్స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ. బాలకృష్ణ శుక్రవారం తెలియజేశారు. మండలంలోని తిమ్మయ్యగారిపల్లి 132కెవి సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు కారణంగా ఉదయం 9నుండి 1.గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా చిట్వేలి, భాకరాపురం, కస్తూరివారిపల్లి, కె.కందులవారిపల్లి, పత్తిగుంటవారిపల్లి సబ్ స్టేషన్ల పరిధిలో అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. ఈ సబ్ స్టేషన్ల పరిధిలోని విద్యుత్ వినియోగధారులు సహకరించవలసిందిగా ఏఈ. బాలకృష్ణ కోరారు.

# రైల్వే కోడూరు టౌన్‌లో 210 మందికి గంజాయి పరీక్షలు



రైల్వే కోడూరు, ఆగస్టు 07, మనం న్యూస్
తిరుపతి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు ల పర్యవేక్షణలో, రైల్వే కోడూరు సీఐ సి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు టౌన్‌లో గంజాయి వినియోగంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్వేల్ రోడ్‌లోని హాస్పిటల్ సమీపంలో గంజాయి టెస్ట్ కిట్లను ఉపయోగించి మొత్తం 210 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అలాగే, గంజాయి వినియోగం మరియు విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు పోలీసు సమాచారదారుల వ్యవస్థను మరింత బలోపేతం చేసి, గంజాయి సరఫరా చేసే వ్యక్తులు, విక్రయదారులు మరియు వినియోగదారుల కదలికలపై నిఘా ఉంచుతున్నామని అధికారులు తెలిపారు. ప్రజలు గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు. అలాగ సమాచారం అందించిన వారి వివరాలు చాలా గోప్యం గా ఉంచబడతాయని తెలిపారు. అదేవిదంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ తరఫున నిరంతరం చర్యలు చేపడు తున్నామని తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం మరియు సరఫరాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# హరోం హర అంటూ మారుమ్రోగిన చిట్వేలీ మండలం

## పలు ఆలయాల్లో శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, కళ్యాణం





చిట్వేలి ఆగస్టు 7 మనం న్యూస్ ప్రతినిధి:
మండల కేంద్రంలోని పలు ఆలయాల్లో ఆడికృతిక శుభ సందర్భంగా శ్రీ వల్లి, దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయం, బ్రహ్మంగారిమఠం, చిట్వేలీ అమ్మవారి శాల, అలాగే చిట్వేలి శివాలయం శ్రీ భువనేశ్వరి శ్యామలంబ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆడికృతిక శుభ సందర్భంగా శ్రీ వల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అమ్మవార్లకు ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిట్వేలి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక అమ్మవారి శాల నందు శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామికి వైభవంగా కళ్యాణం నిర్వహించారు.

అనంతరం చిట్వేలి పురవీధుల్లో స్వామి అమ్మవార్లను ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తులు కొబ్బరికాయ, కర్పూరం, ఆకు, ఒక్క అందజేసి స్వామి అమ్మవార్లను దర్శించుకుని మోక్కులు తీర్చుకున్నారు. తదుపరి శివాలయం నందు అర్చకులు సురేంద్ర శర్మ, పవన్ శర్మ ఆడికృతిక శుభ సందర్భంగా గణపతి పూజ, రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, స్వామివారికి ప్రత్యేక అలంకరణ, మంగళ హారతి, స్వామి అమ్మవార్లను ఆలయం చుట్టూ ప్రకార ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# భక్తిశ్రద్ధలతో గంగాభవాని అమ్మవారికి కుంకుమార్చన పూజలు




సిద్ధవటం ఆగస్టు 7(మనం న్యూస్)
మాధవరం-1 గ్రామపంచాయతీ బంగారు పేటలోని శ్రీ గంగాభవాని అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఫ్యామిలీ ట్రస్ట్ అధ్యక్షుడు మాడా పెద్ద సుబ్బరాయుడు,రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.అమ్మవారిని నూతన పట్టు వస్త్రాలు సమర్పించి పుష్పమాలికలతో అత్యంత సుందరంగా అలంకరించారు.అనంతరం మహిళలు కుంకుమార్చన పూజలో పాల్గొని పూజలు చేశారు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు

# యూరప్‌లో దశాబ్దాల తర్వాత ఖగోళ వింత.. పగలే రాత్రిగా మారే అద్భుతం.. ఎప్పుడంటే?

ప్రపంచవ్యాప్తంగా ఖగోళ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంపూర్ణ సూర్యగ్రహణం 2026 ఆగస్టు 12న ఏర్పడనుంది. ఈ అద్భుత దృశ్యం యూరప్ ప్రధాన భూభాగంపై దశాబ్దాల తర్వాత కనువిందు చేయనుండటం విశేషం. ఈ గ్రహణం సమయంలో చంద్రుడు సూర్యుడిని పూర్తిగా కప్పివేయడంతో, నిర్దిష్ట ప్రాంతాల్లో కొద్ది నిమిషాల పాటు పగలే రాత్రిని తలపించేలా వాతావరణం మారిపోతుంది.

### గ్రహణ మార్గం ఎక్కడెక్కడంటే?

ఈ సంపూర్ణ సూర్యగ్రహణ మార్గం (గ్రూఫ్స్త్ర శీట ఽశ్ఖుశ్రీఢఎ) రష్యాలోని ఉత్తర ప్రాంతంలో ప్రారంభమై, ఆర్కిటిక్, గ్రీన్‌లాండ్, ఐస్‌లాండ్‌లోని పశ్చిమ భాగం మీదుగా ప్రయాణిస్తుంది. అనంతరం స్పెయిన్‌లోని ఉత్తర, తూర్పు ప్రాంతాలు, పోర్చుగల్‌లోని ఈశాన్య భాగంలోకి ప్రవేశిస్తుంది. దీంతో స్పెయిన్‌లోని బిల్బావో, జరగోజా, వాలెన్సియా, పాల్మా డి మల్లోర్కా వంటి నగరాలతో పాటు ఐస్‌లాండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో పగటిపూట పూర్తి చీకట్లు అలుముకుంటాయి. సంపూర్ణ



గ్రహణం గరిష్ఠంగా 2 నిమిషాల 18 సెకన్ల పాటు కొనసాగుతుందని అంచనా. స్పెయిన్‌లో సూర్యాస్తమ యానికి ముందు సాయంత్రం వేళ ఈ గ్రహణం ఏర్పడుతుండగా, ఐస్‌లాండ్‌లో మాత్రం సూర్యుడు ఆకాశంలో ఎత్తులో ఉన్నప్పుడే కనిపిస్తుంది.

### పాక్షిక గ్రహణం.. శాస్త్రీయ పరిశోధనలు

సంపూర్ణ గ్రహణ మార్గంలో లేని ప్రాంతాల్లో పాక్షిక సూర్యగ్రహణం కనిపిస్తుంది. యూరప్‌లోని యూకే, ఫ్రాన్స్, జర్మనీ, స్కాండినేవియా దేశాలతో పాటు ఉత్తర అమెరికాలోని కొన్ని భాగాలు, వాయువ్య ఆఫ్రికాలో పాక్షిక గ్రహణాన్ని వీక్షించవచ్చు. ఈ ప్రాంతాల్లో చంద్రుడు సూర్యుడిని పాక్షికంగా కప్పివేస్తాడు. గ్రహణం సమయంలో సూర్యుడి బాహ్య వాతావరణమైన 'కరోనా'పై అధ్యయనం చేసేందుకు శాస్త్రవేత్తలు సన్నాహాలు చేస్తున్నారు. ఇదే సమయంలో పెర్సీడ్ ఉల్కాపాతం కూడా గరిష్ఠం స్థాయికి చేరనుండటంతో ఆకాశంలో అద్భుత దృశ్యాలు ఆవిష్కృతం కానున్నాయి.

### భద్రత చాలా ముఖ్యం

సూర్యగ్రహణాన్ని నేరుగా కంటితో చూడటం అత్యంత ప్రమాదకరం. పాక్షిక గ్రహణం సమయంలో తప్పనిసరి గా ఐఎస్‌ఓ-సర్టిఫైడ్ ఎక్లిప్స్ గ్లాసెస్ లేదా ప్రత్యేక ఫిల్టర్లు ఉపయోగించాలి. కేవలం సంపూర్ణ గ్రహణ మార్గంలో ఉన్నవారు, సూర్యుడు పూర్తిగా కప్పబడిన ఆ కొద్ది నిమిషాలు మాత్రమే ఎలాంటి రక్షణ లేకుండా గ్రహణాన్ని వీక్షించవచ్చని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. మిగతా సమయాల్లో నేరుగా చూడటం వల్ల కంటి చూపు శాశ్వ తంగా దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.





# పంటల పై ఎల్నినో ప్రభావం

## తీసుకోవలసిన జాగ్రత్తలపై శాస్త్రవేత్తల బృందం రైతులకు అవగాహన

చిట్వేలి ఆగస్టు 7 మనం న్యూస్ ప్రతినిధి: చిట్వేలి గ్రామపరిధిలో గల వివిధ పంటలను శుక్రవారం తిరుపతి శాస్త్రవేత్తల బృందం పరిశీలించి పంటలపై ఎల్నినో ప్రభావం వల్ల, రైతులకు వచ్చే సమస్యలు, ఎల్నినో ప్రభావం తగ్గించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. తదుపరి వర్షాభావ పరిస్థితులను తట్టుకునే ఆరుతడి పంటలైన చిరుదాన్యాలు, అపరాలు, నూనెగింజలు సాగు చేయాలని రైతులకు సుసించారు. పిఎం.డిఎస్ కిట్స్, జీవన ఎరువులను వాడి రసాయన ఎరువులను తగ్గించడం ధ్వారా నేల ఆరోగ్యం కాపాడుతూ పంటలను పండించాలని కోరారు. ఎక్కడైనా ఎల్నినో ప్రభావంతో నీటివసతి తగ్గినట్లు అనిపిస్తే ఆరుతడులు ఇస్తూ పోటాషియం నైట్రేట్ లేదా 19-19-19 ల ఎరువును లీటరు నీటికి 10.గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని శాస్త్రవేత్తలు సుసించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ ఏవి.నాగవేణి, డాక్టర్ లావణ్య, డాక్టర్ శ్రీకళ, సహాయ వ్యవసాయ సంచాల కులు ఎస్.మణి, చిట్వేలి ఏవో సుధాకర్, ఉద్యానవన అధికారి లోకేష్, అగ్రికల్చర్‌కళాశాల విద్యార్థులు, పలువురు రైతులుపెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో రెండవ రోజు రిలే నిరాహార దీక్షలో విరమణ




ప్రొద్దుటూరు ఆగస్టు 7 మనం న్యూస్ : ఖూజ అక్రమాలపై CBI ఎంక్వయిరీ, నోరుద్యోగ భృతి తదితర అంశాలపై మునిసిపల్ ఆఫీస్ మెయిన్ గేట్ ఎదురుగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న నేపథ్యంలో . ఇవాళ 2వ రోజున రాజుపాలెం మండలానికి చెందిన పలువురు నాయకులు, యువకులు మరియు మహిళలు, అలాగే నియోజకవర్గం వై.యస్.ఆర్.సి.పి విద్యార్థి విభాగానికి చెందిన పలువురు యువకులు దీక్షలో పాల్గొనడం జరిగింది. ఇవాల్టి దీక్షలో పాల్గొన్న వారికి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి మాజీ టిటిడి బోర్డు నెంబర్ మారుతి ప్రసాద్ స్టేట్ యూత్ వింగ్ సెక్రెటరీ అమర్నాథరెడ్డి ప్రచార విభాగం అధ్యక్షులు వెలవలి శేఖర్ రెడ్డి మరియు తదితర నాయకులు మజ్జిగ మరియు పండరసం ఇచ్చి దీక్ష విరవింప చేయటం జరిగింది.

# ఆర్థిక శాఖ పయ్యావుల కేశవ్న మర్యాదపూర్వకంగా కలిసిన ఎద్దుల విజయసాగర్



నందలూరు ఆగస్టు 7(మనం న్యూస్): ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక శాఖ పయ్యావుల కేశవ్న మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఎద్దుల విజయసాగర్,
ఈ ప్రోగ్రాం ముఖ్య అతిధిగా కేశవ్ గారు హాజరై, మన ఆర్థిక వివరాలు గురించి చాలా అనుభవంతో మాట్లాడడం జరిగింది, ఈ సదసు కి 2000 మంది జూ ఆడిటర్లు పాల్గొన్నారు, ICAI SIRC యొక్క 58వ ప్రాంతీయ సదస్సు - DAKSHA 2026
అంశం: డిజిటల్ హెరైజన్స్ - నైతికతతో కూడిన సాంకేతిక పురోగతి.
సదస్సు గురించి: ICAI దక్షిణ భారత ప్రాంతీయ మండలి యొక్క ప్రధాన సదస్సును గుంటూరు మరియు విజయవాడ శాఖలు సంయుక్తంగా నిర్వహి స్తున్నాయి.ఈ మీటింగ్‌లో సౌత్ ఇండియా అసోసియేషన్ ప్రెసిడెంట్, ముపాల సుబ్బారావు, దీనికి సంబంధించనా లీడర్స్, రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల విజయసాగర్, యూఏఈ దుబాయ్ సింగిరి ఆడిటింగ్ మేనేజింగ్ డైరెక్టర్, రవి, మేనేజింగ్ పార్టనర్ సుధాకర్, శ్రీధర్,ఎన్నారైలు వెంకట రమణ, సాయి పాల్గొన్నారు.

# టిడిపి డోర్ టు డోర్ కార్యక్రమం

రాజంపేట ఆగస్టు 7(మనం న్యూస్) మున్సిపాలిటీలోని ఆర్ఎస్ రోడ్ నందు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు టిడిపి పార్టీ రెండేళ్లు పాలనలో అందించిన పథకాలు గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్ర మంలో కేజీపీ నాయకులు డాక్టర్ నవీన్ కుమార్



మాజీ టౌన్ ప్రెసిడెంట్ సంజీవరావు మాజీ మండ లాధ్యక్షుడు వెంకటేశ్వర్లు నాయుడు అంజిబాబు ఆచారి మన్నూరు పేరు చంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు